# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శనివారం 14 06 2025

సంపుటి 1 సంచిక 46

UDYAM / TS-09-0148996









## స్మశాన వాటిక మాయమైందా..?

ఓ పాఠశాల కు అనుమతులు లేవంటూ, అదేవిధంగా స్కూలుకు ఆనుకొని స్మశాన వాటిక ఉందని పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారంటూ గత బుధవారం మూసివేసిన ఓ ప్రైవేటు పాఠశాల మర్నాడే తెరుచుకుంది. స్మశాన వాటిక మాయమైందా ఏంటి అనేలా పాఠశాల ఓపెన్ కు విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇచ్చేశారు.

2



## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

ప్రతి మహిళా స్వయం కృషితో ఆర్థిక ప్రగతి సాధించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈనెల 27వ తేదీన నగరంలోని నోవోటెల్ లో జరగనున్న డైనమిక్ ఎంటర్ పెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్ (దెవి) సంస్థ ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరుకావలని కోరుతూ ఆ సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

2

# కొండను తవ్వి ఎలుకను పట్టిన విస్తరణ

**క్షీరసాగర మథనం చేసినంత బిల్డప్**

**ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ**


**దశ, హైదరాబాద్:** తెలంగాణలో ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు మూడు రోజుల సమయం పట్టింది. ఇందుకోసం అధిష్టానం.. క్షీరసాగర మథనం చేసినంత బిల్డప్ ఇచ్చింది. కానీ చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా శాఖలు కేటాయించింది.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలతో జూన్ 8న మంత్రివర్గ విస్తరణ చేశారు. ఏడాదిన్నర పాలనలోమంత్రివర్గ విస్తరణ అనేకమార్లు వాయిదా పడింది. చివరకు అధిష్టాన్ గ్రీన్ సిగ్నల్‌తో ఆరు ఖాళీల్లో మూడు భర్తీ చేశారు. ఇద్దరు ఎస్సీలు, ఒక బీసీకి పదవి ఇచ్చారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు సీఎం రేవంత్ మళ్లీ ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. అధిష్టానం కూడా ముగ్గురికి పదవులు ఇచ్చేందుకు మూడు రోజులు మేధో మథనం చేసింది. చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఎలాంటి మార్పులు లేకుండా ముగ్గురికి శాఖలు కేటాయించింది. దీంతో ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది.

ఈ కేటాయింపు ప్రక్రియలో కాంగ్రెస్ అధిష్టానం సీనియారిటీ, అనుభవం, పార్టీ లోయల్టీని దష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. కొత్త మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవీ.. **గడ్డం వివేక్:** కార్మిక, మైనింగ్ శాఖలు. **వాకిటి శ్రీహరి:** పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు. **అడ్లూరి లక్ష్మణ్:** ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ.

### శాఖల కేటాయింపుపై పార్టీలో హాట్ టాపిక్

శాఖల కేటాయింపు విషయంలో సమగ్ర చర్చల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో

..మిగతా 2వ పేజీలో →





# ఘటనా స్థలానికి మోదీ

**దశ, గాంధీనగర్;** గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మొత్తం 265 మంది మరణించారు. ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం అహ్మదాబాద్‌లో పర్యటిస్తున్నారు. మొదట అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి బయలుదేరిన ఎయిర్ ఇండియా AI171 విమానం కూలిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంటన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రమాదానికి కారణాలపై అధికారులను, రామ్మోహన్ నాయుడును ఆయన ఆరా తీశారు.అనంతరం అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్‌కు వెళ్లారు ప్రధాని మోదీ. ఘోర విమాన ప్రమాదంలో చనిపోయన వారి కుటుంబసభ్యులను ప్రధాని మోదీ పరామర్శించారు. వారి కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడి చికిత్స పొందుతున్న వారిని ప్రధాని పరామర్శించారు. విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక ప్రయాణికుడు మహేష్ విశ్వాస్ కుమార్ ను ప్రధాని మోదీ పరామర్శించి, అతడి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడైన అతను 11A సీటులో ప్రయాణిస్తున్నాడు. విమానం కూలిన తరువాత అతను నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎయిర్ ఇండియా ప్రకారం, బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో 12 మంది సిబ్బంది, మొత్తం 230 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు కాగా, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు ఫ్రాన్స్ వాసులు, ఒక కెనడా వాసి ఉన్నారు. చనిపోయిన వారిలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉండటంతో బీజేపీ శ్రేణుల్లో విషాదం అలుముకుంది.



## చిన్నారుల చదువుకు తాళం..

**దశ, హైదరాబాద్:** జీహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్ లో ఉచిత స్కూలు నడిపేందుకు వీల్లేదంటూ బస్తీ నేతలు తాళాలు వేసారు. పంజాగుట్ట ప్రతాప్ నగర్ లో సుశీలాదేవి మెమోరియల్ ట్రస్టు 1982 నుండి పేద చిన్నారులకు ఉచితంగా చదువు చెబుతోంది. స్థానికంగా ఉన్న జీ హెచ్ ఎం సి కమ్యూనిటీ హాల్ లో ఎల్ కే జీ నుంచి 4 వ తరగతి వరకు పాఠాలు నేర్పిస్తారు. సీనియర్ జర్నలిస్ట్ వామన రావు ఆధ్వర్యంలో పేదలకు ఉచిత విద్య అందిస్తున్నారు. 2018 లో వామన్రావు మృతి చెందగా అమెరికాలో ఉండే కుమార్తె సహకారంతో స్కూలు నడుస్తోంది.

## రేవంత్ క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా

**దశ, హైదరాబాద్:** తనపై నమోదు అయిన భూవివాదం కేసును క్వాష్ చేయాలని గతంలో రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. శేరిలింగంపల్లిలోని గోపన్ పల్లిలో భూవివాదానికి సంబంధించిన కేసు వ్యవహారంలో ఆయన క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై హైకోర్టు ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం విచారణకు ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది. గోపన్ పల్లిలోని సర్వే నెంబర్ 127కు సంబంధించి రేవంత్ రెడ్డిపై 2016లోనే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. ఈ భూవివాదంలో రేవంత్ రెడ్డి హస్తం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో రేవంత్ , ఆయన సోదరుడు కొండల్ రెడ్డితోపాటు లక్ష్మయ్య అనే వ్యక్తిని చేర్చారు. అయితే, ఇదంతా రేవంత్ పై కక్షపూరితంగా కేసు నమోదు చేశారని ఆరోపణలు కూడా ఉన్నాయి.

# నా పోరాటం ఇక్కడితో ఆగదు..

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్**

**దశ, హైదరాబాబ్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పార్టీ పెద్దలు ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు.అయితే, సామాజిక సమీకరణల నేపథ్యంలో కేబినెట్‌లో



చోటును కోల్పోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన వారికి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదని.. ప్రజల పట్ల తన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల తన కలలే తనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. అదే కారణంగా తాను తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని రాసుకొచ్చారు. తాను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో తాను ఎప్పటికీ ముందుంటానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని... కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని.. తాను కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నాని రాజగోపాల్ రెడ్డి తాను చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# సోమవారం పొద్దున్నే రండి

**కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు**



**దశ , హైదరాబాద్:** ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. ఇంతకు ముందుఓ సారి నోటీసులు జారీ చేసినా.. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని రాలేనని..వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పారు. ఆ మేరకు ఏసీబీ అధికారులు ఇప్పుడు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో ఓ సారి ఈడీ ఎదుట కూడా హాజరయ్యారు. ఓ సారి ఏసీబీ విచారణకు వెళ్లినా లాయర్ ను అనుమతించలేదని మళ్లీ వెనక్కి వెళ్లిపోయారు. చాలాకాలం తర్వాత గత నెలలో నోటీసులు ఇచ్చారు.

## అమెరికాలో తప్పిన విమాన ప్రమాదం

దశ, న్యూ డిల్లీ : అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. బోస్టన్ లోని లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వేపై ఓ విమానం అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది.జెట్‌బ్లూ సంస్థకు చెందిన 312 విమానం షికాగో నుంచి బోస్టన్‌లోని లోగాన్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది.

పైలట్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై జెట్‌బ్లూ సంస్థ స్పందించింది. విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లినట్లు పేర్కొంది. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు.



# వైఎస్ నుంచి రూపానీ వరకు...

2

దశ
నిజం.. నిర్భయంగా..

## పెద్దల మాట సద్ది మూట!

టీవీ9 కోసం ప్రకాషారాజ్ని చేసిన ఇంటర్వ్యూలో హృతిక్రోషన్, నాగార్జున, స్పీల్బర్గ్, కెమరూన్, పవన్ కల్యాణ్, అమీరాఖాన్, కమల్హా సన్లను ఉదాహరిస్తూ, "విడాకులిచ్చిన వ్యక్తులకి పిల్లల మీద విపరీతమైన ప్రేమ ఉంటుంది. మరి మనసు నిండా అంత ప్రేమ ఉండి, మనసారా నాతి చరామి అని వాగ్దానం చేసిన దంపతులు ఎందుకు విడాకులు తీసుకుంటారు? సర్దుకుపోయే గుణం లేకనా? ఇప్పుడుండే దాని కన్నా విడిపోయి ఇంకా హ్యాపీగా బ్రతకవచ్చనా?" అని అడిగినప్పుడు, ముక్తసరిగా "ఆర్థికస్వాతంత్ర్యం వల్ల వచ్చే (మా) అసంతృప్తి వల్ల" అని సమాధానం ఇచ్చాడు. నాలుగు పదాల్లో అద్భుతమైన అర్థమున్న జవాబు. వివిధ హోటల్స్ వెరైటీ ఫుడ్స్ తినేవాడికి ఎప్పుడూ ఒకే హోటల్లో తినాలని అనిపించదు. రకరకాల వ్యక్తులతో 'గాఢ' పరిచయాలున్నవారికి ఇంటి మనిషి నచ్చక పోవడంలో ఆశ్చర్యం లేదు. మార్కెట్లో సరుకులూ, వాటిని కొనగలిగే అవకాశాలూ, ఛాయిస్లూ ఎక్కువయ్యే కొద్దీ, సరైనదాన్ని ఎన్నుకోలేక పోయామే అనే బాధ ఎక్కువ ఉంటుంది. అద్దాల బీరువాలో వస్తువులు ఎప్పుడూ అందంగానే కనిపిస్తాయి. వాడిన తరువాతే కదా మన్నిక తెలిసేది.

('ప్రేమ ఒక కళ' ముందుమాటలో యండమూరి.)



02
శనివారం
14-6-2025
WWW. DASHANEWS .COM

## మాటలు రాని మౌనం విమాన ప్రమాదం

మాటలు రాని మౌనం
విమాన ప్రమాదం
ఎగిరిన నిమిషములో
తెగిన దాని రెక్కలు
విరిగి,ముక్కలైన శరీర బాగాలు
హృదయవిధారకమైన
సన్నివేశాలు

ఉద్యోగ భాద్యతలతో కొందరు
కుటుంబం దగ్గరకు మరికొందరు
పర్యాటకులుగా ఇంకొందరు
మధ్యలో ఎక్కినవారేందరో
చిన్న, పెద్ద అందరి కలియికతో
లండన్ వరకు ఆ ప్రయాణం

పై,పైకి కదులుచున్న క్రమం
పైలెట్ గుర్తించిన సాంకేతిక లోపం
పక్షే డీ కొట్టినదో,పగవారే చేసినదో
తెలియదు కాని,విమానం నేలపై
కూలినది,ప్రయాణికులు, వైద్య
విద్యార్థులు, వైద్యుల ప్రాణాలు
పోవుటకు కారణమైనది

కన్న కలలు కాలి బూడిదనవి
గుర్తుపట్టలేనంత వారి దేహమున్నది
కడ చూపుకు నోచుకోలేక
కన్నీరే మిగిలింది,వీడుకోలు చెప్పిందే
చివరి జ్ఞాపకమైంది,మరణం
అందరిలో ఎంతో విషాదాన్ని
మిగిల్చింది


తప్పుఎవ్వరిది, భాద్యత ఎవరిది
విశ్లేషించుకోవాలి,విచారణ
చేపట్టాలి,కారణాలను
వెలికితియాలి, మునుముందు
జాగ్రత్తలతోఉండాలి,అద్దైర్య
పడకుండా పౌరయాణ సంస్థలు
పౌరులకు మంచి సేవ అందించాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్


# వైఎస్ నుంచి రూపానీ వరకు...

## విమాన ప్రమాదాలలో మరణించిన రాజకీయ ప్రముఖులు





**దశ , హైదరాబాద్:** మనదేశంలో గతంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదాలలో చాలామంది రాజకీయ ప్రముఖులు కన్నుమూశారు. ఇందులో సినీ రంగానికి చెందిన వారి కూడా ఉన్నారు. దివంగత ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. కేంద్ర మాజీ మంత్రి మాధవరావు సింధియా కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. పార్లమెంట్ స్పీకర్ జీఎంసి బాలయోగి కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా ఈ తరహా ప్రమాదంలోనే కన్నుమూశారు. దోర్జీ ఖండు, ఓపి జిందాల్, విజయ్ రూపాని వంటి రాజకీయ ప్రముఖులు కూడా విమాన ప్రమాదాలలో దుర్మరణం చెందారు. మన దేశాన్ని చెందిన మొట్టమొదటి సిడిఎస్ బిపిన్ రావత్, అనుశాస్త్రవేత్త హోమి జే బాబా, సినీనటి సౌందర్య విమాన ప్రమాదాలలో దుర్మరణం పాలయ్యారు. ఇక ప్రఖ్యాత వైద్యుడు నాయుడమ్మ విమానంలో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఆయన దుర్మరణం పాలయ్యారు.. ఇక అహ్మదాబాద్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘటన మన దేశ చరిత్రలో అత్యంత విషాదం నింపింది. అక్కడ దృశ్యాలు చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతోంది. విమానాలు మాత్రమే కాదు. హెలికాప్టర్ ప్రమాదాల్లోనూ వీరు చనిపోయారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదవిలో ఉండగానే హెలికాప్టర్ క్రాష్ అయి చనిపోయారు. అంతకు ముందు లోక్ సభ స్పీకర్ గా పని చేసిన జీఎంసీ బాలయోగి కూడా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. విమాన ప్రమాదాల్లో అయితే అత్యంత ప్రముఖులు పనిచోయారు. భారత అణు శాస్త్రవేత్తగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన హోమీ జహాంగీర్ భాభా ఎయిర్ ఇండియా ఫ్లైట్లో ప్రయాణిస్తూ స్విస్ ఆల్ప్స్ పర్వత శ్రేణిలో కుప్పకూలిపోవడంతో మరమించారు. ఇది 1966లో జరిగింది. విమానం జెనీవా ఎయిర్ కంట్రోల్తో సమాచార లోపం కారణంగా కూలిపోయింది. మొత్తం 117 మంది మరణించారు. హోమీ బాబా మరణం భారత అణు కార్యక్రమానికి ఆటంకం కల్పించింది. 1973లో జరిగిన ఇండియన్ ఎయిర్లైన్స్ ఫ్లైట్ ప్రమాదంలో కుమార మంగళం బిర్లా చనిపోయారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో స్టీల్ మంత్రిగా ఉన్నారు. 1980లో ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ సఫ్దర్జంగ్ ఎయిర్పోర్ట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో చనిపోయారు. ఢిల్లీ ఫ్లైయింగ్ క్లబ్కు చెందిన పిట్స్ S2A గ్లైడర్ను నడుపుతూ మరణించారు. అతను ప్రమాదకరమైన మాన్యువర్లు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. 1994లో పంజాబ్ గవర్నర్ విధులతో పాటు హిమాచల్ ప్రదేశ్ యాక్టింగ్ గవర్నర్ ఉన్న సురేంద్ర నాథ్, తన కుటుంబంలోని 9 మంది సభ్యులతో సహా, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సూపర్కింగ్ విమానంలో ప్రయాణిస్తూ హిమాచల్ ప్రదేశ్లోని పర్వతాల్లో కూలిపోవడంతో మరణించారు. ఇక కాంగ్రెస్ నాయకుడు , మాజీ కేంద్ర మంత్రి మాధవరావు సింధియా, కాన్పూర్కు వెళుతున్న చార్టర్డ్ సెస్నా విమానం యూపీలోని మొయిన్ పురీ సమీపంలో ఒక గ్రామంలో కూలిపోవడంతో మరణించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు , లోక్సభ స్పీకర్ జీ.ఎం.సీ. బాలయోగి, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. లోక్సభ స్పీకర్గా అతని మరణం జాతీయ రాజకీయాలలో గణనీయమైన నష్టం చేసింది. రముఖ దక్షిణ భారత నటి మరియు భారతీయ జనతా పార్టీ సభ్యురాలు సౌందర్య, ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరు నుండి కరీంనగర్కు వెళుతున్న హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. హర్యానా పవర్ మంత్రి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఓ.పి. జిందాల్, హర్యానా వ్యవసాయ మంత్రి సురేంద్ర సింగ్తో కలిసి, ఢిల్లీ నుండి చండీగఢ్కు వెళుతున్న హెలికాప్టర్లో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోవడంతో మరణించారు. ఇక ఏపీ సీఎం హోదాలో ఉన్న వై.ఎస్. రాజశేఖర రెడ్డి, చిత్తూర్ జిల్లాకు వెళుతున్న బెల్ 430 హెలికాప్టర్ నల్లమల్ల అడవుల్లో కూలిపోవడంతో మరణించారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి డోర్జీ ఖండూ, పవన్ హన్స్ హెలికాప్టర్లో ప్రయాణిస్తుండగా, గ్రౌండ్ కంట్రోల్తో సంబంధం కోల్పోయిన తర్వాత కూలిపోయింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలు కనిపెట్టారు. భారతదేశం యొక్క మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS) జనరల్ బిపిన్ రావత్, తన భార్య మధులికా రావత్తో సహా 12 మందితో కలిసి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మి17V5 హెలికాప్టర్ లో వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. అహ్మదాబాద్ లో జరిన విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ చనిపోయారు. గుజరాత్ కు 20162021 వరకు విజయ్ రూపానీ సీఎంగ వ్యవహరించారు. అలాగే11 2004లో అరుణాచల్ ప్రదేశ్ మంత్రి డెరా నటుంగ్, మేఘాలయ కమ్యూనిటీ డెవలప్మెంట్ మంత్రి సి. సంగ్మా, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.



# స్మశాన వాటిక మాయమైందా..?

### నిన్న స్మశాన వాటిక ఉందంటూ సీజ్... నేడు ఓపెన్ కు అనుమతులు

### హయత్ నగర్ లో విద్యాశాఖ అధికారుల వసూళ్ల పర్వం...?

దశ, హయత్ నగర్: ఓ పాఠశాల కు అనుమతులు లేవంటూ, అదేవిధంగా స్కూలుకు ఆనుకొని స్మశాన వాటిక ఉందని పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారంటూ గత బుధవారం మూసివేసిన ఓ ప్రైవేటు పాఠశాల మర్నాడే తెరుచుకుంది. స్మశాన వాటిక మాయమైందా ఏంటి అనేలా పాఠశాల ఓపెన్ కు విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇచ్చేశారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటో అని అధికారులను బహిరంగంగానే స్థానికులు పలు రకాలుగా విమర్శలు చేస్తున్నారు. హయత్ నగర్ నుంచి కుంట్లూరు




స్కూల్స్ సీజ్ చేసినట్లు ప్రకటించిన అధికారులు (ఫైల్ )

కు వెళ్లే దారిలో రవీంద్ర భారతి అనే ఒక ప్రైవేటు పాఠశాల స్మశాన వాటికకు ఆనుకొని నడుస్తోంది. వందల సంఖ్యలో ఉన్న విద్యార్థులు స్మశాన వాటిక కారణంగా భయభ్రాంతులకు గురవుతున్నారు అంటూ స్థానికంగా ఉన్న కొంతమంది ఫిర్యాదులు చేయడంతో పాటు కొన్ని సంక్షేమ సంఘాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశాయి. వాటిని పరిగణలోకి తీసుకున్న మండల విద్యాశాఖ అధికారులు గత బుధవారం పాఠశాల ప్రారంభానికి ఒక రోజు ముందు నిబంధనలు ఉల్లంఘించారంటూ స్మశాన వాటిక పక్కనే పాఠశాల ఉండడంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సదరు పాఠశాలను హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాస ఆధ్వర్యంలో సీజ్ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా మరునాడే అంటే గురువారం పాఠశాల ప్రారంభోత్సవానికి ఎటువంటి ఆటంకం లేకుండా తిరిగి పాఠశాలలను నడుపుకోవచ్చని అనుమతులు ఇచ్చేశారు. నిన్నటి వరకు ఉన్న స్మశానం నేడు మాయమైందా అంటూ స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు కమిషన్ల కక్కుర్తి పడి అనుమతులు ఇచ్చేశారా ఏంటి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా హయత్ నగర్ మండలంలో విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై తమదైన శైలిలో ఇతర కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నదానికి ఇది నిదర్శనంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలు సంఘాల సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్న అధికారులంటూ చేస్తున్న ఆరోపణలకు ఇప్పుడు అధికారులు వ్యవహించేతీరును చూస్తే నిజమే అనేలగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

అనుమతులు వచ్చాయి కాబట్టి ఓపెన్ చేశాం:శ్రీనివాస్,మండల విద్యాధికారి

హయత్ నగర్ పరిధిలోని రవీంద్ర భారతి స్కూల్ కు అనుమతులు లేకపోవడంతో పాటు స్మశాన వాటిక పక్కన ఉన్నదని స్థానికుల ఫిర్యాదు మేరకు తాము బుధవారం సీజ్ చేశాం. మర్నాడు ఉన్నతాధికారుల వద్ద అనుమతులు తీసుకొని రావడంతో పాఠశాల ప్రారంభానికి అనుమతులు ఇచ్చాము. ఇక స్మశాన వాటిక విషయమైతే విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్మశాన వాటికతో తమకు ఇబ్బంది లేదని చెప్పడంతోనే అనుమతులు ఇచ్చాము. ఇందులో ఇతరత్రా అనుమానాలకు తావు లేదు.

## ట్రాక్టర్ ఢీకొని నాలుగేళ్ల బాలుడు మృతి

**దశ, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కట్టంగూరు మండలం తేలువారిగూడెం గ్రామానికి చెందిన మోక్షిత్ (4) అనే బాలుడు, ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్లు దండు మైసమ్మ దేవాలయం వద్ద రోడ్డు దాటుతుండగా ఢీకొని మృతి చెఓందాడు. బంధువుల శుభకార్యానికి వచ్చి ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.

# బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి

### రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీవాణి




దశ, అబ్దుల్లాపూర్మెట్ : బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని.. పనిలో ఉండొద్దని రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి అన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యం తో అబ్దుల్లా పూర్ మెట్ మండలం జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీవాణి, ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ.. బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని.. పనిలో ఉండొద్దన్నారు. పిల్లలు ఖచ్చితంగా ప్రాఠశాలలకు వెళ్లి చదువుకోవాలని.. ఎవ్వరైనా పనిలో పెట్టుకుంటే చట్టపరమైన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు బడి మాని వేసి కార్మికులుగా చేరడం వలన వ్యసనాలకు బారిన పడి.. అనేక నేరాలు పాల్పడుతున్నారని.. వీరిని సరి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సూచించారు. అలాగే ఎవ్వరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే స్థానిక పోలీస్స్టేషన్, 100 డైల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ వి. అశోక్రెడ్డి, కిక్కర గోపీశంకర్ యాదవ్, ప్రభాకర్ గౌడ్, బండి. నరేష్, సతీష్, సంతోష్గౌడ్, స్థానిక ఎస్ఐ మాధవ రావు, సీనియర్ న్యాయవాదులు రాజేష్, జంగయ్య, సాయికుమార్, సైదులు, సతీష్ ,జయసుధ, పద్మజ, మేఘన, శృతి, సాంబ శివ రావు, నాగ మణి, కాలనీ పెద్దలు తోర్పునూరి. జంగయ్య గౌడ్, యాదగిరి, కస్తూరి రమేష్,అచ్చిని మహేష్, నవాజ్, సుధాకర్, రాజు, సోమేష్ తిరుమలేశ్, శిరోమణి, అంజి ,యాకుబ్, కాలనీ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మను చౌదరి

**దశ , మేడ్చల్ :** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.



# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి: ఎమ్మెల్సీ కవిత




**దశ, కాచిగూడ,:** ప్రతి మహిళా స్వయం కృషితో ఆర్థిక ప్రగతి సాధించాలని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈనెల 27వ తేదీన నగరంలోని నోవోటెల్ లో జరగనున్న డైనమిక్ ఎంటర్ పెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్ (దేవి) సంస్థ ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకావలని కోరుతూ ఆ సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో డైనమిక్ ఎంటర్ పెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్ గౌరవ చైర్ పర్సన్ మడిపడిగె సత్యవతి ప్రసన్న, చైర్ పర్సన్ డాక్టర్ వేముల నీలిమ, వైస్ చైర్మన్ డాక్టర్ గుడుగుంట్ల కల్యాణి, చీఫ్ అడ్వయిజర్ మడిపడిగె రాజు, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టిన విస్తరణ

మొదటి పేజీ తరువాయి..

ఆయన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో సమావేశమయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో శాఖల కేటాయింపుపై విస్తతంగా చర్చించి, అంతిమ నిర్ణయానికి వచ్చారు.కాంగ్రెస్ అధిష్టానం ఈ శాఖల కేటాయింపు విషయంలో సీనియారిటీ, అనుభవం, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. ఈ కేటాయంపులు పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణ కేబినెట్ విస్తరణ తర్వాత ప్రస్తుతం ఉన మంత్రుల శాఖలు కూడా మారుతాయని అంతా భావించరు. ఈమేరకు అధిష్టానం కూడా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డిని ఢిల్లీకి పిలిపించింది. దీంతో చాలా మంది శాఖలు మారుతాయన్న సంకేతాలు వెలువడ్డాయి. కానీ అధిష్టానం మాత్రం పెద్ద హైప్ తీసుకొచ్చి.. తుస్సుమనిపించింది.

ప్రస్తుత మంత్రుల శాఖలు మార్చకుండా.. కొత్తవారికి శాఖలు కేటాయించింది. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో సమర్థవంతమైని తీరుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.